# బడుగు, బలహీన వర్గాల ఆత్మబంధువు సీఎం రేవంత్ రెడ్డి

**టిపిసిసి ఉపాధ్యక్షుడు, మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్**

**ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, బీసీలకు**

**42 శాతం రిజర్వేషన్ల పెంపు రేవంత్ రెడ్డితోనే సాధ్యమైంది**

**ఉమ్మడి శామీర్పేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ**

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 24 :**

బడుగు, బలహీన వర్గాల ఆత్మబంధువు సీఎం రేవంత్ రెడ్డి అని టిపిసిసి ఉపాధ్యక్షుడు, మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అభివర్ణించాడు. బీసీ రిజర్వేషన్ల బిల్లు,ఎస్సీ వర్గీకరణలకు చట్టబద్ధత కల్పించిన సందర్భంగా తూంకుంత మున్సిపాలిటీ అంబేద్కర్ విగ్రహం దొంగల మైసమ్మ వరకు ఉమ్మడి శామీర్ పేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో భారీ ర్యాలీ తీశారు. సోమవారం ముఖ్య అతిధిగా తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొని మహనీయుల విగ్రహాలతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి పీసరి మైపాల్ రెడ్డి, శామీర్పేట్ మండల అధ్యక్షులు వైస్ గౌడ్, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు సాయి పేట శ్రీనివాస్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మకు అజయ్, మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర రాహుల్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డ్ మెంబర్లు,యూత్ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు







# రైతులు నష్ట పోతున్నా స్పందించని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**తెలంగాణ వీణ / బోడుప్పల్**

తెలంగాణలోని పలు జిల్లాలతోపాటు గత రెండు రోజులుగా పెద్ద యెత్తున్న అకాల వర్షాలు వడగండ్ల వాన రావడంతో పలు రకాల పంటలవలన రైతులు తీవ్రంగా నష్ట పోయారని తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రచార కార్య దర్శి జె దశరథ్ ఆరోపించారు. ఈ సందర్భంగా దశరథ్ నగరంలోని అంబర్ పేట నియోజక వర్గంలో లోని నల్లకుంటలోని తెలుగు దేశం పార్టీ నాయకుడు ఏ స్ .కృష్ణ కుమార్ ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధులు తో కలిసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రివ్ర వడగండ్ల వర్షాలతో తెలంగాణలో వందల ఎకరాలలో పేదరైతులు పంట్ట కోతకు వచ్చిన కొన్ని పంట్టలు ముఖ్యంగా వరీ పత్తి పసుపు గోధుమ సజ్జలు జొన్న మొక్కజొన్న రైతులు తి్రవంగా నష్టపోయారని ఈసందర్భంగా దశరథ్ పేర్కొన్నారు ముఖ్యంగా తెలంగాణలో గత కొన్ని రోజులుగా పెద్ద ఏత్తున్న వాతావరణ శాఖ నిపుణులు చెపుతున్న తెలంగాణా ప్రభుత్వం రైతులను జాగృతం చేయడం లో విఫలం చెందిందన్నారు ముఖ్యంగా వ్యవసాయ శాఖ మంత్రి గాని ఆ శాఖకు చెందిన అధికారులు నేటికీ ఒక అంచనా అధికారిని కూడా పంపకుండా కాలయాపన చేయడం ద్వారా రైతులకు నష్టం పెద్ద ఏత్తున్న జరిగిందని ఈ సందర్భంగా ఆయన మీడియాతో అన్నారు. అట్లాగే గతంలో ఇదే రీతిలో గత ప్రభుత్వం రైతులకు రైతు భరోసా మరియు పంటలకు గత ప్రభుత్వం ఏకరకు 8. వేలు ఇస్తూ వుంటే నేను ముఖ్యమంత్రి కాగానే కాంగ్రెస్ అధికారంలోకి వస్తేను 15.వేలు ఇస్తాను అని ఎకరానికి ఏడాదికి 20.వేలు ఇస్తానని చెప్పిన మాటలు గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్చిపోయారని



ఈసందర్భంగా దశరథ్ పేర్కొన్నారు ప్రభుత్వం 6.గ్యారంటీ లను ప్రకటించిన విధంగా వాటి విషయంలో కూడా ప్రభుత్వం ముందుకు రాలేదన్నారు ఈ కార్యక్రమములో తెలుగు యువత అధికార ప్రతినిధి కె.కిరణ్. ఏడ్ల బాను ప్రకాశ్. ఏ స్.కృష్ణ.. గొల్నక కంటెస్టెడ్ కార్పొరేటర్. చారి. తోపాటు కార్య కర్తలు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 24 :**

పని ముగించుకుని ఇంటికి వెళ్తున్న వ్యక్తి రోడ్డు ప్రమాదంలో అనంత లోకాలకు వెళ్ళిపోయాడు. ఈ సంఘటన జినోమ్ వాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసుల, స్థానికుల కథనం ప్రకారం వివరాలు. తుర్కపల్లికి చెందిన షాదుల్లా( 27). రాపిడో నడుప్పుకుంటు జీవనం సాగిస్తున్నాడు. సోమవారం ఇంటి వైపు వెళ్తున్న ఆక్టివ %టూ08జీూ%8085 గల తన బైక్ ను ఎదురుగా వస్తున్న ఆర్ కే ట్రావెల్స్ కు చెందిన %టూ08ఖజీ%6299 నెంబర్ గల బస్సు అతివేగంగా అజాగ్రత్తగా వస్తూ భారత్ బయోటెక్ ముందు డి కొట్టింది. ఈ ప్రమాదంలో షాధుల్లా తలకు బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. సమాచారం అందుకున్న జీనోమ్ వ్యాలీ పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.






# ముస్లిం తోఫా అందించిన నవాబ్ జానీ

**తెలంగాణ వీణ,చేగుంట**

రంజాన్ పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని రెడ్డి పల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ నవాబ్ జాని అన్నారు, గ్రామం లో ఉన్న 30 మంది పేద ముస్లిం మహిళలకు, చీరలను,రంజాన్ తోఫా అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింలకు అతి పెద్ద పండుగ అయిన రంజాన్ పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముందస్తుగా ముస్లిం లకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ నబీ, నసిరొద్దీన్, అస్లాం,తదితరులు పాల్గొన్నారు.





# సఫాయి కార్మికుడికి ఆర్థిక సాయం అందించిన సంద్రుగు సతీష్

**తెలంగాణ వీణ,చేగుంట**

మెదక్ జిల్లాచేగుంట పట్టణానికి చెందిన మేజర్ గ్రామపంచాయతీ సఫాయి కార్మికుడు ఎర్ర రమేష్ అనారోగ్యంతో మరణించారు, విషయం తెలుసుకున్న దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణానికి చెందిన సంద్రుగు సతీష్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 50 కిలోల బియ్యం ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో సంద్రుగు శ్రీకాంత్, ఎర్ర యాదగిరి, పుర్రా ఆగమయ్య, ఎర్ర నాగులు, వెంకటేష్, సాయికుమార్, దశరథ్, బాబు, బలేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు



# ఇండిగో విమానం ఆలస్యం..

**సెటైర్లు వేసిన హర్షాభోగ్లే**

**న్యూఢిల్లీ,మార్చి24( తెలంగాణ వీణ):**

ఇండిగో విమానయాన సంస్థ మరోసారి విమర్శలు ఎదుర్కొంది. ప్రముఖ క్రికెట్ వ్యాఖ్యాత హర్ష భోగ్లే ఆ సంస్థపై తనదైన శైలీలో సెటైర్లు వేశారు. ఆయన ఎక్కాల్సిన విమానం ఆలస్యం కావడమే అందుకు కారణం. ఏదో ఒక రోజు ఇండిగో సిబ్బందిని భోజనానికి పిలుస్తాను.. ఆహారం సిద్ధమయ్యే వరకూ, టేబుల్ రెడీ చేసే వరకూ బయటే ఎదురుచూడమని చెబుతాను అంటూ హర్ష ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీనిపై ఇండిగో స్పందించింది. వీల్‌చైర్ వినియోగదారులు విమానం ఎక్కేందుకు ప్రాధాన్యత ఇవ్వడమే ఆలస్యానికి కారణమని తెలిపింది. ఆలస్యానికి చింతిస్తున్నామని.. ఈ విషయానికి తమ వద్దకు తీసుకువచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపింది.

G9 TV తెలుగు

తెలంగాణ వీణ
తెలుగు దినపత్రిక


For Advertisements
8328209811

Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL

# దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చొరవతో CMRF 60,000 చెక్ పంపిణీ

**తెలంగాణ వీణ, చేగుంట**

మెదక్ జిల్లా చేగుంట మండలం పులిమామిడి గ్రామంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో కామల్ల పెద్దోళ మల్లేష్ గారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో చేగుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ దుబ్బాక అసెంబ్లీ యువజన కాంగ్రెస్ కార్యదర్శి అంకన్నగారి సాయికుమార్ గౌడ్ యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ గ్రామ అద్యక్షులు మహంకాళి రమేష్, రాధ క్రిష్ణ, లడ్డు, సురేష్,రాజనర్సు, నారాయణ రెడీ సంతోష్ యాదవ్, రమేష్, సంతోష్ సంద్రుగు రాజు, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు



# క్యాన్సర్ విజృంభణపై ప్రభుత్వం అప్రమత్తం

**స్క్రీనింగి టెస్టులు నిర్వహించాలని ఆదేశం**

**తాజాపరిస్తితులపై మంత్రి సత్యకుమార్ సమిక్ష**

**అమరావతి,మార్చి24( తెలంగాణ వీణ):**

గతకొద్ది రోజులుగా ఆంధ్రప్రదేశ్ లోని బలభద్రపురం గ్రామం హాట్ టాపిక్ గా మారింది. పదుల సంఖ్యంలో అక్కడి ప్రజలు క్యాన్సర్ భారిన పడడంతో తీవ్రకలకలం రేగింది. అప్రమత్తమైన ఏపీ ప్రభుత్వం ఇంటింటి సర్వే చేస్తూ వైద్య సేవలను యుద్ధప్రాతిపదికన ప్రారంభించింది. తాజాగా వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ కీలక విషయాలు వెల్లడించారు. రాష్ట్రంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు కొంత కాలంగా జరుతున్నాయన్నారు. ఇప్పటికే నాలుగు లక్షల మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామని తెలిపారు. అనపర్తి ఎమ్మెల్యే బలభద్రపురం క్యాన్సర్ బాధితులకు సంబంధించి ప్రస్తావించారు. 30కి పైగా టీంలను బలభద్రపురం పంపడం జరిగిందని అన్నారు. గత మూడేళ్ళలో బలభద్రపురంలో క్యాన్సర్ కారణంగా 19 మంది మరణించారు.

